# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 28 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 269 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## తెలంగాణ ఏర్పాటుకు... మన్మోహన్ సహకారం మరువలేనిది

**మన్మోహన్ అంత్యక్రియలకు బిఆర్ఎస్ నేతలు**

**కేసీఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం**



**హైదరాబాద్ డిసెంబర్ 27(నిఘా న్యూస్):** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ..మిగతా 2లో

## మన్మోహన్ మరణం తీరని లోటు: జగన్



2

# మార్గదర్శకుడు మన్మోహన్ సింగ్ ఆఖరి చూపు నేడు

## ప్రజల సందర్శనార్థం నేడు ఏఐసీసీ కార్యాలయానికి భౌతిక కాయం



- మన్మోహన్‌కు నివాళులు అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ
- వారంపాటు దేశంలో సంతాపదినాలు ప్రకటించిన కేంద్రం
- వారం పాటు కార్యక్రమాలను రద్దు చేసిన కాంగ్రెస్
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయ జెండా అవనతం
- రాజకీయ పార్టీలకు అతీతంగా దేశవ్యాప్తంగా మన్మోహన్ సింగ్‌కు నివాళులు



### నా గురువును కోల్పోయాను: రాహుల్ గాంధీ

**మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి**

**ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి**

**నేడు ఏఐసీసీ కార్యాలయానికి పార్థివ దేహం**

2

**న్యూఢిల్లీ డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్ను మూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని ..మిగతా 2లో

## మన్మోహన్‌కు రేవంత్ శ్రద్ధాంజలి

**మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్**



న్యూఢిల్లీ డిసెంబర్ 27(నిఘా న్యూస్): మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ..మిగతా 2లో

## ప్రపంచ శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దిన మన్మోహన్ సింగ్

**ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం**



అమరావతి డిసెంబర్ 27(నిఘా న్యూస్): మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌జీ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక రాజనీతిజ్ఞుడని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక ..మిగతా 2లో



### న్యూ ఇయర్ సందేశాల పేరుతో మోసం

**సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక**

2



### ముంబై టెర్రర్ కుట్రదారు మృతి

2



### బ్రిడ్జిపై నుంచి పడ్డ బస్సు

**ఎనిమిది మంది మృతి**

2

## అల్లు బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

**కోర్టులో వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ**



**హైదరాబాద్ డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడిరది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు ..మిగతా 2లో



## పొరపాటున శ్రీశైలం దేవస్థానాన్ని కోల్పోయాం

**తిరుమలలో తెలంగాణ భక్తుల పట్ల నిర్లక్ష్యం**

**మంత్రుల సిఫార్సుల బేఖాతర్**

**శ్రీశైలం సన్నిధిలో మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు**

2

## కేటీఆర్ మధ్యంతర బెయిల్ పొడిగింపు



హైదరాబాద్ డిసెంబర్ 27(నిఘా న్యూస్): ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ సిఫారసు లేఖలు ఆమోదిస్తాం: టీటీడీ

**రెండురోజులు మాత్రమేనంటూ మెలిక**



**తిరుమల డిసెంబర్ 27(నిఘా న్యూస్):** తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ..మిగతా 2లో

# మార్గదర్శకుడు మన్మోహన్ సింగ్.. ఆఖరి చూపు నేడు



## మన్మోహన్‌కు రేవంత్ శ్రద్ధాంజలి

మొదటి పేజీ తరువాయి...

మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవ పెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేల్కైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని,దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## బ్రిడ్జిపై నుంచి పడ్డ బస్సు

### ఎనిమిది మంది మృతి

**చండీగఢ్ డిసెంబర్ 27(నిఘా న్యూస్):** పంజాబ్‌లో ఓ బస్సు బ్రిడ్జిపై నుండి పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని భటిండాలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. బస్సు తల్వాండి సాబో నుండి భటిండాకు బయలుదేరింది. భారీ వర్షం కారణంగా ప్రమాదవ శాత్తు బస్సు బ్రిడ్జిపై నుండి కాలువలోకి పడిపోయింది. ఆ సమ యంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్లు సీనియర్ పోలీసులు తెలిపారు.

## ముంబై టెర్రర్ కుట్రదారు మృతి

**లాహోర్, డిసెంబర్ 27(నిఘా న్యూస్):** ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) డిప్యూటీ చీఫ్ హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది.అలాగే, 26/11 టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

## న్యూ ఇయర్ సందేశాల పేరుతో మోసం

**హైదరాబాద్ డిసెంబర్ 27(నిఘా న్యూస్):** కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిరదంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనంలోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫోటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది, జాగ్రత్త అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## మన్మోహన్ మరణం తీరని లోటు: జగన్

**పులివెందుల డిసెంబర్ 27(నిఘా న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో జగన్ మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణల తో దేశ పురోభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్ గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ గా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందని చెప్పారు.







మొదటి పేజీ తరువాయి...

మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం ఏడు రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడిరచింది. ఆయన మృతికి సంతాప సూచికంగా ఏడు రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి.

## నా గురువును కోల్పోయాను: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ డిసెంబర్ 27(నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడిరచారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## అల్లు బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి...

రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచార ణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడిరచింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

## ప్రపంచ శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దిన మన్మోహన్ సింగ్

మొదటి పేజీ తరువాయి...

సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఎదిగి దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమానులకు సానుభూతి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విచారం వ్యక్తం చేశారు. అతని దూరదృష్టి విధానాలు, ఆర్థిక సంస్కరణలు భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడానికి పునాది వేసిందని జగన్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత



బాధాకరమని షర్మిల అన్నారు. భారత దేశ ఆర్థికశిల్పి మరణం దేశానికి తీరని లోటని వివరించారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి అందించిన సేవలు అమూల్యమని అన్నారు.



## తెలంగాణ సిఫారసు లేఖలు ఆమోదిస్తాం: టీటీడీ

మొదటి పేజీ తరువాయి...

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే, చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి.దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు.

## పొరపాటున శ్రీశైలం దేవస్థానాన్ని కోల్పోయాం

**శ్రీశైలం, డిసెంబర్ 27(నిఘా న్యూస్):** తిరుమలలో తెలంగాణ భక్తులు జరుగుతున్న అసౌకర్యం, అవమానాలపై తెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు.తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కళ్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని మంత్రి కోరారు.

## తెలంగాణ ఏర్పాటుకు... మన్మోహన్ సహకారం మరువలేనిది

మొదటి పేజీ తరువాయి...

ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందిం చారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరు కానున్నార కేసీఆర్ తెలిపారు.

# బిజెపి చరిత్రలో గోకవరం సభ అద్వితీయం



**గోకవరం, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర చరిత్రలో గోకవరంలో మా చేరిక ఒక శుభ పరిమాణం వంటిదని బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి సిఎండి ప్రాంగణంలో బిజెపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమా వేసంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గోకవరం చరిత్రలో గురువారం జరిగిన బిజెపిసమావేశం అద్వితీయంగా జరిగిందన్నారు. ఈ సమావేశం పట్ల రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు హర్షం వ్యక్తపరిచారని అన్నారు. గోకవరంలో బిజెపి సభ విజయవంతం కావడం పట్ల పలువురు నాయకులు ఆనందం వ్యక్తం చేశారని ఆయన అన్నారు.

# మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు



**పహాడీషరీఫ్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధానమంత్రి వర్యులు మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మన్న రవి, నవీన్ గౌడ్ అన్నారు. జల్పల్లి, శ్రీరామ్ కాలనీలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు




**తుక్కుగూడ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు అని టీపీసీసీ కార్యదర్శి గోగికర్ జానకిరామ్ అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి చిత్రపటానికి తుక్కుగూడ మున్సిపాలిటీలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్తగా ప్రధాన మంత్రిగా ఎనలేని సేవలు అందించి బారతదేశ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కౌన్సిలర్లు శివ గళ్ళ యాదయ్య, రాజ్ కుమార్ ముప్పిడి నరసింహ పాల్గొన్నారు.

# మహా నేతకు మల్కాజ్గిరిలో శ్రద్ధాంజలి



**మల్కాజిగిరి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ నాయకులు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. చౌరస్తాలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, జీవన్ రెడ్డి, బికె శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, బాబు, సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, చెన్నారెడ్డి, ఫరీద్, రామ్ చందర్ కన్నెమల్ల నాగరాజు, స్వీటీ పిట్టల నాగరాజు ఆగమయ్య బాలరాజు యాదవ్, పీవీ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు చుంకు శ్రీనివాస్, ఆశా తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో మాజీ ప్రధానికి నివాళులు



**వరంగల్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో శుక్రవారం మాజీ ప్రధాని మృతి సందర్భంగా రంగసాపేటలోని నెహ్రూ విగ్రహం దగ్గర కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ భారత దేశానికి ఎనలేని సేవలు అందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, మాజీ కార్పొరేటర్ సీనియర్ నాయకులు బోలుగొడ్డు సారాయ్య, పిఎసి ఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ మాజీ కార్పొరేటర్ కేడాల పద్మ డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, జిల్లా మహిళా నాయకురాలు మంతెన సునీత బోలుగొడ్డు అనిల్, ముత్తినేని రామ్మూర్తి, విలాసాగరం శ్రీనివాస్ మైనారిటీ నాయకులు సయ్యద్ బషీర్, జింక రమేష్, మునుకుంట చంద్రమౌళి, శంకేష్ అనిల్ ఆవునూరు కుమార్, ఆవు నూరి రవి డివిజన్ యువజన నాయకుడు పాలకుర్తి సుమన్ కంచ మల్లయ్య వనం వేణు గౌడ సాంబయ్య, వడ్డే శిరీష, మహిళా నాయకురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేని.. ఉపాధి హామీ,రైతు కూలీల కు ఏడాదికి 12 వేలు ఇవ్వాలి

- 12 వేల పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.




**హనుమకొండ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ,వ్యవసాయ కూలీ కుటుంబాల అభిప్రాయాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి డిబిఎఫ్ బహిరంగ లేఖ భూమిలేని ఉపాధి హామీ,రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ వరంగల్ నుండి బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహయం అందజెస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన కూలీల ఆర్థిక సహయానికి దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర బడ్జెట్ లో 1200 కొట్లను సైతం కేటాయించారు. ఇటీవల డిప్యూటీ సిఎం,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, కూలీల ఆర్థిక సహయ పథకాన్ని డిసెంబరు 28 (నేటి) నుండి అమలు చేస్తామని వేర్వేరు గా ప్రకటించారు. ఈ ఫథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదు.కాని పత్రికలలో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి,ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నదని ప్రచారం జరుగుతుంది. కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం,ఆన్ లైన్ హాజరు,అధార్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదు.చేసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదు.కనీస వేతనం చెల్లించక పొవడంతో ఉపాధి హామీ కూలీలు ఉపాధి హమి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు.వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదు. కేంద్ర ప్రభుత్వ వెబ్ సైట్ ప్రకారమే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు,2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380(26-12-2024 నాటికి) వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు కల్పించారు. కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహయం అందజెస్తే లక్షలాది మంది కూలీలు నష్టపోతారు. ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్దిష్ట ప్రతిపాదనలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అద్యక్షులు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,జిల్లా నాయకులు పోలేపాక మల్లేషం, రాము, రమేష్, రవి, సిద్దార్థ, శివ,మహేందర్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని కాపాడుకుందాం



**పత్తికొండ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భారతదేశానికి తరతరాల నుండి వస్తున్న ఆచార పరంపరల వల్లనే ప్రపంచంలో భారతదేశానికి విశిష్టమైన స్థానం లభించిందని, మన ఉనికికి కారణమైనటువంటి సంస్కృతిని కాపాడుకోవలసిన బాధ్యత ఈ దేశ పౌరులందరిపై ఉన్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా వారు ప్రసంగించారు. ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి చేసిన సంగీతోపన్యాసం భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు అమరావతి శ్రీనివాస్, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ప్రముఖ్ వీరరాజు, ఆర్ఎస్ఎస్ నాయకులు రామలింగయ్య, విశ్వహిందూ పరిషత్ మాతృమండలి జిల్లా ఉపాధ్యక్షులు రాధారెడ్డి, దుర్గావాహిణి ప్రముఖ్ ఆర్. అరుణ, గో రక్షక్ భీమ లింగారెడ్డి, శ్రీవారి సేవకులు ఆర్.సోమిరెడ్డి, లలితమ్మ, లక్ష్మీ, అనుపమ, విజయలక్ష్మి, ఎన్.సుభ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో టిడిపి నాయకుల సమావేశం

### హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**గోకవరం, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశం సూది కొండ లో గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల సమస్యలు నాయకులు నవీన్ కి తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మండలంలో అధిక సంఖ్యలో టిడిపి సభ్యత్వ నమోదు చేయించాలని, గ్రామ సమస్యలు, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రూపు రాజకీయాలు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమర్థులైన నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టుకుందామని ఎన్నికల్లో కష్టపడ్డా ప్రతి కార్యకర్తను ఆదుకోవాలని, కాపాడుకోవాలని అన్నారు. గతం నుంచి మనతో పని చేసిన వారు, ఎన్నికల ముందు మన నాయకత్వాన్ని బలపరుస్తూ వచ్చిన వారిని బ్యాలెన్స్ చేసుకుంటూ పనిచేస్తానని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, అడప భారత్ బాబు, కాకినాడ జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ పాలూరి బోసు బాబు, జనపరెడ్డి సుబ్బారావు, ఘాజింగం సత్తిబాబు, దాసరి తమన్న దొర, బదిరెడ్డి అచ్చన్న దొర, గోకవరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీను, కామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు, బత్తుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించకుంటే ఉద్యమం తీవ్రతరం

### టెక్కలిలో కదం తొక్కిన వైసిపి శ్రేణులు



**శ్రీకాకుళం, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం టెక్కలిలో నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. టెక్కలి వైఎస్ఆర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ మీదుగా టెక్కలి విద్యుత్ శాఖ డిఇ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం,పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కదం తొక్కారు.అనంతరం టెక్కలి డిఇ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి విద్యుత్ శాఖ డీఈకి పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని,చార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చార్జీలు పెంచమని హామీ ఇవ్వాలని కోరుతూ నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి తిలక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల్లోనే ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కి 15,485 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య వినియోగదారులపై భారం మోపిందని ఆరోపించారు.ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కూటమి ప్రభుత్వం ప్రజలపై అప్పులు బారాన్ని మోపి ఆర్థికంగా నడ్డి విరిచిందని అన్నారు. అబద్ధపు వాగ్దానాల చేసి ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలను మోసం చేస్తున్నారని తిలక్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాలి, కోటబొమ్మాలి మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు పాల్గొన్నారు.

### పాల ధరకు కోత పెట్టి..

# డెయిరీ ఆస్తులు లూటీ చేస్తున్న యాజమాన్యం

### యాజమాన్యం సంతకాల సేకరణకు పాల రైతులు వ్యతిరేకించాలి




శ్రీకాకుళం డిసెంబరు 27 (నిఘా న్యూస్): రైతులకి పాల ధర కోత పెట్టి డెయిరీ ఆస్తులను లూటీ చేస్తున్న డెయిరీ యాజమాన్యానికి మద్దతుగా పాల రైతులు సంతకాలు పెట్టొద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అలాగే ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు పొందూరు చందర్రావు,వెలమల రమణ రైతులను కోరారు. సతివాడ బల్క్ మిల్క్ సెంటర్ వద్ద పాల రైతులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డెయిరీ తగ్గించిన పాల ధర వెంటనే పెంచాలని,రైతులకు ఇవ్వవలసిన బానోస్ ఇవ్వాలని,పాల రైతుల నుండి సేకరించిన లీటర్ పాలుకు సగటున 30 రూపాయలు రైతులకు చెల్లిస్తూ అదే పాలను వెన్న తీసి సగటున 60 రూపాయలు మార్కెట్లో అమ్ముతున్నారని వివరించారు.పాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులు ద్వారా సంపాదిస్తూ యాజమాన్యం కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలు చేస్తుందని, డైరీ డబ్బులు దారి మల్లించి, డెయిరీ ఆస్తులను లూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డెయిరీ అభివృద్ధిలో కీలకమైన రైతులకు న్యాయంగా ఇవ్వవలసిన ధర తగ్గించి రైతులను శ్రమను కష్టాన్ని దోసుకుంటున్నారని అన్నారు. దానా బస్తాకు 50 శాతం రాయితీ ఇవ్వాలని,సేకరణ ధరకు అమ్మకం ధరకు ఉన్న వ్యత్యాసాన్ని పది రూపాయలు రైతులకు ఇవ్వాలని, పాడి పశువుల భీమా సీలింగ్ ఎత్తివేయాలని, 250 కోట్ల షేర్ క్యాపిటల్ డివిడెంట్ ఇవ్వాలని, డెయిరీ కంపెనీ చట్టాల నుండి 1964 సహకార చట్టంలోకి తేవాలని డిమాండ్ చేశారు. సభా సంఘం విషయాలను త్వరగా పూర్తిచేసి దోషులు శిక్షించాలని, న్యాయమైన పాల ధర కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాలకు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లడ్డు కృష్ణమూర్తి, గోరు కొర్లయ్య, చల్ల రమణ, ఏల సత్యనారాయణ, జనార్ధన, గణపతరావు,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ బూత్ కమిటీల వివరాలు అందజేసిన వేములకొండ



**రామంతపూర్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ వేములకొండ సోమశేఖర్ గౌడ్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ,ఉప్పల్ ఎలక్షన్ ఇన్చార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవ సాని బాలచందర్ ,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ ,రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి లింగయ్య





**నారాయణపేట, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి.ఎన్.లింగయ్య తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్ కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకు వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్ లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలని, ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు చేయాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీలు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ ఫైల్స్ ను తనిఖీ నిర్వహించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్ర శేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్



**అంబర్ పేట, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయాల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నానని అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ లో ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 2025 నూతన సంవత్సర ఆలయ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమిష్టి కృషితో ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు నాగ శంకర్, పెంట యాదగిరి, ఆంధ్రపు నర్సింగ్ రావు, కంది నరసయ్య, గడ్డం మల్లేష్, పంది మల్లయ్య, కోనేటి రాజు, అంజయ్య గుప్తా,పండరి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలో కక్షలు: నేడు అభివృద్ధికి బాటలు

### నూతన సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

### అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరరావు



**శ్రీకాకుళం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం పంచాయతీలో సుమారు 15 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు,వజ్రపుకొత్తూరు టీడీపీ ప్రధాన కార్యదర్శి రమణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు అప్పలరాజు హయాంలో గ్రామాల్లో కక్షలు కనిపించాయి అని, నేడు అదే గ్రామాల్లో శిరీషమ్మ సహకారంతో అభివృద్ధి బాటలు కనిపిస్తున్నాయని చెప్పారు. రానున్న ఐదు సంవత్సరాలలో ప్రతి వీధిలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యం, ఎస్ఎంసి చైర్మన్ శ్రీను,టిడిపి సీనియర్ నాయకులు చంద్రయ్య, తంభనాదం,మోహనరావు,ముఖలింగం,శంకరరావు,సైని చినబాబు, చక్రి, వెల్ఫేర్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

## దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయింది



**అంబర్ పేట, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గొప్ప ఆర్థిక వేత్తను,సంస్కరణ వాదిని దేశం కోల్పోయిందని పేర్కొన్నారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచే సిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో, జిడిపి వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. దాదాపు దశాబ్ద కాలం పాటు ఆయన దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్రవేసిన గొప్ప వ్యక్తి అన్నారు. దేశ ఆర్థిక వ్యూహాన్ని ఎప్పటికప్పుడు మార్చుతూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా తయారు చేయడంలో మన్మోహన్ కీలక పాత్ర పోషించారన్నారు. నిజాయితీపరుడైన మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు దూసరి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ఉప్పల్ లో విజిబుల్ పోలీసింగ్: ఎస్ఐ చిరంజీవి



**ఉప్పల్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుంచి మండే మార్కెట్, న్యూ భరత్ నగర్, ఉప్పల్ కమాన్ నుంచి మళ్ళీ పోలీస్ స్టేషన్ వరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి,పలు షాప్ లకు సూచనలు చేశారు. వైన్ షాపులు, బార్ల ముందు అక్రమ ఫార్కింగ్ చేయరాదని పేర్కొన్నారు. ప్రతి షాప్ కి సీసీ కెమెరాలు ఉండాలన్నారు. అర్ధరాత్రి వరకు వాణిజ్య సముదాయాలు నిర్వహించకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని ఎస్సై చిరంజీవి విజ్ఞప్తి చేశారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అ అనిన కొనియాడారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని, ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా సోనియా గాంధీ, అప్పటి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మర్చిపోదని, సోనియా గాంధీకి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీయోను ప్రార్థనా మందిరానికి లక్ష రూపాయల విరాళం

### మాజీ జడ్పిటిసి డాక్టర్ పాలూరి బోసు బాబుకు ఘన సన్మానం



**గోకవరం, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కొత్తపల్లి గ్రామంలో సీయోను ప్రార్థన మందిరం శిథిలావస్థలో ఉండటం చూసిన గోకవరం మాజీ జడ్పిటిసి సభ్యులు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ పాలూరి బోసు బాబు ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూను గెలిపిస్తే వచ్చే క్రిస్మస్ రోజున లక్ష రూపాయలు చర్చి మరమ్మత్తులు నిమిత్తం నా సొంత నిధులు అందిస్తారని హామీ ఇచ్చారు. అందులో భాగంగా డిసెంబర్ 26వ తేదీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ పాలూరు బోసు బాబు లక్ష రూపాయల నగదు చెక్కును దైవ సేవకులు రేవ. మాగాపు రాజ్ కుమార్ కు అందజేశారు. తమ ప్రార్థన మందిరానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బోసు బాబును ఘనంగా సత్కరించి అభినందించిన సీయోను ప్రార్థన మందిరం సంఘ సభ్యులు. ఈ సందర్భంగా డాక్టర్ బోస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేనిచ్చిన మాటకు కట్టుబడి, నాయకులు జ్యోతుల నెహ్రూ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకునే వారి ఫౌండేషన్ ద్వారానే ఈ చర్చికి లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటమస్వామి, పాస్టర్ రాజకుమార్, సీయోను ప్రార్థన మందిరం సభ్యులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధించాలి

- ప్రతి చిన్నారిని కాపాడుకుందాం
- వీధి బాలల భిక్షాటన నిరోధిద్దాం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసి నాయుడు




**శ్రీకాకుళం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో మానవ అక్రమ రవాణా, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు గురించి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్, మహిళా పోలీసులతో విద్య ఫౌండేషన్,ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్, మహిళ పోలీసులకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసి నాయుడు వివరించారు. మనం ఎదుర్కొంటున్న సమస్యలలో మానవ అక్రమ రవాణా ఎంతగానో వేధిస్తుంది దీని ద్వారా ఎంతోమంది అమాయకుల జీవితాలు బలి అవుతున్నాయని తెలిపారు. అలాగే వీధి బాలలు భిక్షాటన చేయడం ఎంతో బాధాకరమైన వారికి గాను సంరక్షణ కేంద్రాలు గురించి వివరించారు. అలాగే పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని వారి ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టవలసిన బాధ్యత యాజమాన్యం బాధ్యతని పేర్కొన్నారు. ప్రతి ఆఫీసులో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కె.వి రమణ డి.సి.పి.ఓ, శాంతి ప్రియ డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్,సిహెచ్ ప్రసాదరావు విద్యా ఫౌండేషన్, మెట్ట మల్లేశ్వరరావు డి.సి.పి.యు పాల్గొన్నారు.

# ఇల్లందులో మాజీ ప్రధానికి ఎమ్మెల్యే కోరం నివాళులు



**ఇల్లందు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని డాక్టర్.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేమని అన్నారు. వారి మరణం చాలా బాధాకరం తీవ్ర విచారకరం. తన జీవితాంతం భారతదేశానికి ఎన్నో విధాలుగా సేవలందించి భారతదేశం గర్వించేంత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి మన్మోహన్ సింగ్ అన్నారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయన్నారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని వెల్లడించారు. ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజకవర్గ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,పట్టణ మండల మహిళ నాయకురాలు, మున్సిపాలిటీ పరిధిలోని కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మలేరియా డెంగీ నివారణకు చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.మీనాక్షి



**శ్రీకాకుళం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** జిల్లాలో మలేరియా, డెంగీ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.మీనాక్షి అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారి కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జిల్లాకు మంజూరైన ఫాగ్గింగ్ మెషిన్లను ప్రారంభించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థ ద్వారా జిల్లాకు 50 ఫాగ్గింగ్ మెషిన్లను ఇవ్వడానికి అంగీకారం తెలిపియున్నారని. గతంలోని జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయుటకు తీసుకున్నారు. అందులో 15 ఆరోగ్యకేంద్రాలు పూర్తిస్థాయిలో చేసిఉన్నారు. మెషీన్లను పీహెచ్సిలలో వినియోగించడం జరుగుతుందని, యాభై ఫాగ్గింగ్ మెషీన్లను రెడ్డీస్ ఫౌండేషన్ తరుపున కె.వి.ఎస్.ఎన్.రాజు, సీనియర్ డైరెక్టర్, కార్పొరేట్ ఆపరేషన్స్ డా రెడ్డీస్ లాబ్ ముఖ్య అతిదిగా విచ్చేసి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని మలేరియా సబ్ యూనిట్ అధికారులకు అందజేశారు. ఈ పాగ్గింగ్ యంత్రాలు జిల్లాలోని అన్ని మండల పీహెచ్ లలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని,ఈ పాగ్గింగ్ యంత్రాలు ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చు, ఎక్కడయితే మలేరియా, డెంగు లాంటి దోమల వలన వచ్చే వ్యాధులను అరికట్టుటకు ఈ యంత్రాలు పనిచేయుటకు కావలసిన టెక్నికల్ సపోర్ట్ ను జిల్లా సబ్ యూనిట్ అధికారులు కావలసిన రసాయన ద్రావణంను సరఫరా చేస్తారు. ఈ యంత్రాలకు కావలసిన ఇతర సామగ్రిని పంచాయతి సహకారంతో పొగ (ఫాగ్గింగ్) పెట్టి కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో టి.శ్రీకాంత్ అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వర్లు, డెమో,ఎల్ శ్రీకాంత్ జిల్లా విబిడి కన్సల్టెంట్. ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నివాళులు




**ఉప్పల్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యూపీఏ హయాంలో పదేళ్ల పాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా తన సేవలు అందించారాని కొనియాడారు. తాను జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారని, దేశానికి 15 సంవత్సరాలు ప్రధాని, ఆర్థిక శాఖ మంత్రి గా ఉన్న కాలంలో కేవలం ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకున్నారని వారు గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం, ప్రతి భారతీయుడి జీవితాన్ని ఉద్ధరించడానికి అంకితభావం, దేశ వారసత్వ మార్గాన్ని చూపారన్నారు. సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి, ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంతో ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట టెక్నోక్రాట్ గా ఆ తర్వాత భారత ప్రధానిగా ఆయన పదవీకాలం గుర్తుండి పోతుందని పేర్కొన్నారు. నిశ్శబ్దమైన కానీ సమర్థవంతమైన నాయకత్వానికి పేరుగాంచిన అతను దేశ సంక్షేమం కోసం బలమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి అన్నారు. నాయకుడిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ నిర్ణయాలు భారతీయ సమాజంలోని ప్రతి అంశంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని స్పష్టం చేశారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప నేత మృతి భారతదేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. రఫిక్, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎ జలీల్ పాషా, సుర్వి మురళి గౌడ్, గరిక సుధాకర్ లతోపాటు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించారు.



అయ్యప్ప దీక్షలను పురస్కరించుకుని అంబర్ పేట్ కు చెందిన చంద్రమౌళి గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

*–రాంపల్లి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):*

## డా.మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పుల మల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హారి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో మాజీ ప్రధానికి ఘన నివాళులు



**ఘట్ కేసర్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎన్ టి పి సి చౌరస్తా వద్ద మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ హఠాన్మరణాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఆయన ప్రధానమంత్రిగా పనిచేసే దేశ ప్రజలకు ఎన్నో పథకాలను చేపట్టి అర్హులైన పేదవారికి ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికాల కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఘనపూర్ మాజీ సర్పంచ్ రూప్సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం వెంకటరెడ్డి పోచారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వినయ్, నాయకులు మధుకర్ రెడ్డి, నరేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి , తిరుమలరెడ్డి, మీసాల శ్రీరాములు, పత్తెపు పోశెట్టి, బొట్టు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడలో మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం



**అమీన్ పూర్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. మన్మోహన్ సింగ్ పార్లమెంటులో బిల్లు పెట్టి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావటానికి ఎంతో దోహదం చేశారని శశిధర్ రెడ్డి మాజీ ప్రధానికి నివాళులు అర్పిస్తూ, తమ ప్రసంగంలో అన్నారు. అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశానికి మంచి ఆర్థికవేత్తగా దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్ల మల్లేష్, లక్ష్మీకాంత్ రావు, ఈశ్వర్ రెడ్డి, నర్రెగూడెం సతీష్, బంధంకొమ్ము శీను, సాయి కాలని మల్లేష్, శీను, భిక్షపతి, మల్లేష్, కృష్ణా యాదవ్, ఇక్రిశాట్ కాలని సలీం, మహేష్, మధురా నగర్ శీను, వెంకటేశ్వర రావు, బిల్లి శ్రీనివాస యాదవ్, రాఘవేంద్ర కాలని రమేష్, నవ్య సైది రెడ్డి, జయ గోపాల్ రామచంద్రారెడ్డి, చుక్కారెడ్డి, శ్రీధర్, సృజనలక్ష్మి నగర్ ప్రవీణ్,మస్తాన్ నాయుడు, జీతప్ప, ఉస్కెబాయి సాయి, కె.ఎస్.జి. యువసేన, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట తప్పిన కూటమి ప్రభుత్వం

- దారుణంగా విద్యుత్ చార్జీల మోత
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి





**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** విద్యుత్ చార్జీల విషయంలో కూటమి ప్రభుత్వం మాట తప్పి భారం మోపడం దారుణమని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక రామేశ్వరంలోని సాయిబాబా దేవాలయం నుండి వన్ టౌన్ సర్కిల్, మున్సిపల్ ఆఫీసు రోడ్డు మీదుగా పవర్ హౌస్ రోడ్డులోని విద్యుత్ కార్యాలయం వరకు రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వైసీపీ శ్రేణుల నినాదాలతో భారీ నిరసన ర్యాలీ కొనసాగింది. అనంతరం వైసీపీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు విద్యుత్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారం ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని, నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తామని ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా మోసపూరిత మాటలు చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన ఆరు నెలలు గడవకముందే విద్యుత్ చార్జీలు పెంచి 16 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపాలని విమర్శించారు. అంతేకాకుండా మరోసారి పెంచి ఎనిమిది వేల కోట్లు భారం మోపేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. ఈ ఐదు సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి సంవత్సరం విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను మోసం చేయడం, చంద్రబాబు అబద్దాలకు ప్రజలు మోసపోవడం కొత్త కాదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు దాటిన ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఇప్పటికే ప్రజలు చంద్రబాబుకు ఓటు వేసి పొరపాటు చేశామన్న భావనలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, భవిష్యత్తులో పెంచే ప్రయత్నం చేయకూడదని అంతేకాకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా డిఈ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, జడ్పీ చైర్పర్సన్ జ్యేష్టాది శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పాతకోట బంగారు మునిరెడ్డి, సి ఎస్ ఖాజా మొహినుద్దిన్, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, గుర్రం లావణ్య, వైసీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ నాయకులు కల్లూరు నాగేంద్రారెడ్డి, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు ఉప్పర మురళి, రాగా నరసింహారావు, వైసిపి నాయకులు నల్లదేశి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల వారి చిత్రపటానికి సానుభూతిని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి దేవున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్.బి.ఐ గవర్నర్ గా,ఆర్థిక శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించి దేశ ఆర్థిక సంస్కరణలు జరిపి దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మరణం దేశానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశంలో ఎన్నో సంస్కరణలు చేసి మాటలు తక్కువ పని ఎక్కువ చేసిన ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**ముస్తాబాద్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు 88 మంది వరకు హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సరైన సమయానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి అభినయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పద్మ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు దీపాల మరమ్మతులను చేపట్టిన పావని



**ఘట్ కేసర్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ పట్టణ కేంద్రంలోని రహదారిపై ఉన్న విద్యుత్తు వీధి దీపాల మరమ్మత్తులను శుక్రవారం చేపట్టారు. రెండు రోజుల నుండి కురుస్తున్న చిరుజల్లులకు రహదారిపై ఉన్న లైట్లకు కార్బన్ వచ్చి వెళ్లకుండా పోయాయని, వచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం క్రేన్ సహాయముతో మరమ్మతులు చేపట్టి, కొత్త లైట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో కడుపుల్ల మల్లేష్ నాయకు డు ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాదవుల ఛలో ఇందిరా పార్క్



**ఘట్ కేసర్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 15 శాతం ఉన్న యాదవులకు ఒక మంత్రి పదవి, మూడు ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వాలనే డిమాండ్ చేస్తూ, శనివారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి, జాతీయ అధ్యక్షుడు మేకల రాములు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరుగుతుందని, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెట్టు గణేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుండి, అధిక సంఖ్యలో యాదవులందరూ తరలి వస్తున్నారని, మేడ్చల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో యాదవులు కదలాలని కోరారు.

## కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం



**కోరుట్ల, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** కోరుట్ల పట్టణం శ్రీనివాస రోడ్డులోని విశ్వబ్రాహ్మణ సంఘం లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసారు. అధ్యక్షులుగా పవన్, ఉపాధ్యక్షులుగా కత్తి రాజ్ శంకర్,వి.మారుతి,ప్రధాన కార్యదర్శిగా వి.సంజీవ్, కోశాధికారిగా జి.శ్రీధర్,సహాయ కార్యదర్శిగా బి.సత్యం, సాంస్కృతిక కార్యదర్శిగా వి.సాగర్, ముఖ్య సలహాదారులుగా గుండో జి.శ్రీనివాస్, వనతడపులఈశ్వర్,గుండోజి సత్యప్రసాద్, మంతెన చంద్రప్రకాష్,పవన్,రమేష్, కార్యవర్గ సభ్యులు,కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ లో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



**తూప్రాన్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** దేశ ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో కూరుకు పోయిన సమయం 1992 లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేస్తూ తన ఆలోచన విధానంతో మేధాశక్తితో ఆర్థిక సంస్కరణలు చేపట్టి బడ్జెట్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది. భారతదేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక పర్యాయాలు పనిచేస్తూ దేశం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిసారి నేనున్నానంటూ ఆర్థిక సమస్యను గాడిన వేసిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కుతుంది. అంతేకాకుండా ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ నేతృత్వంలో భారత దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు దేశానికి సేవ చేశారు. ఆయన ఆర్బీఐ మేనేజర్ గా పనిచేసారు ఎన్నో అవార్డులు ఆయన సొంతం అయ్యాయి, అంతేకాకుండా దేశంలోని యువత సమాచార హక్కు చట్టాన్ని వినియోగించు కోవాలని, ఆహార భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావడం, దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చేయూత అందించేందుకు పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టడం, ముఖ్యంగా భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉంటే బాగుంటుందని నేపంతో ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకురావడం జరిగిందని ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దేశ ప్రజల కోసం తన హయాంలో చేయడంతో పాటు దేశ విదేశాల ప్రధానులతో మైత్రిని కొనసాగించారు దేశ ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోయే విధంగా అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ అని తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ భర్త కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, కౌన్సిలర్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, వివిధ కౌన్సిలర్లు, దుర్గం నాగేష్, సర్గల నరసింహులు, రాము, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## ఉప్పల్ లో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

### ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి



**ఉప్పల్, డిసెంబర్ 26 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ఉప్పల్ రింగ్ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ (ఎస్ హెచ్ ఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో అక్రమంగా అమర్చిన సైలెన్సర్లతో భారీ ఎత్తున శబ్ద కాలుష్యానికి పాల్పడడమే కాకుండా ఇతర వాహనదారులను తీవ్ర అసౌకార్యానికి గురి చేస్తున్న బైకర్లపై చర్యలు తీసుకున్నారు. అలాంటి 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి సైలెన్సర్లను తొలగించారు. అంతేకాకుండా ఒక్కో బైకర్ పై రూ. 1000 జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా వారిచేతనే బైక్ లకు నూతన సైలెన్సర్లను అమర్చింప జేశారు. నిభందనలు ఉల్లంఘించి రెండోసారి కూడా పట్టుబడితే చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో ప్రవేశపెట్టి చట్ట ప్రకారం కఠిన చర్యలకు పాల్పడుతామని హెచ్చరించారు. అలాగే వాహనదారులు నూతన సంవత్సర వేడుకలకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. లేకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాల నరేష్ భారతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీల సేవలు అభినందనీయం

- ఘనంగా పారామెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు



**శ్రీకాకుళం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో పిఎంపీలు అందిస్తున్న సేవలు అభినందినీయమని జనసేన నాయకులు,ప్రముఖ గైనిక్ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్,హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు స్థానిక తోటపాలెం రోడ్డు నందు తన్మయి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు వండాన శిమ్మన్న,కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ పిఎంపీలు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స అందించుటలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల శిక్షణ మధ్యలోనే నిలిచిపోవడం బాధాకరమని చెప్పారు. ముందుగా పిఎంపి వ్యవస్థాపకులైన ఆర్ కే భరద్వాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వండాన శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ,ట్రెజరర్ కె జనార్దన్ రావు,ఉపాధ్యక్షులు ఏ ఆదినారాయణ, జాయింట్ సెక్రెటరీ చిన్నాల రాములు తోపాటు 62 సంవత్సరాలు దాటిన పిఎంపిలకు సన్మానం చేశారు. అనంతరం జరిగిన నూతన వైద్య విధానాలపై అవగాహన సదస్సులో మెడికవర్ హాస్పిటల్, శ్రీకాకుళం వారితో ఈ వైద్య విద్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బుడుమూరు అన్నాజీ,డా.అన్నెపు శివప్రసాద్,డా.పైల మురళీధర్, డా.అనిరుద్, డా.రాజేష్,డా.శ్యామ్ ప్రసాద్ వంశీ,డా.ప్రశాంత్ తోపాటు అధిక సంఖ్యలో పీఎంపీలు, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ కు శ్రద్ధాంజలి



**కోరుకొండ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా,రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం తెలియజేశారు. శుక్రవారం రాజానగరంలోని వైఎస్ఆర్సిపి రాజానగరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద జక్కంపూడి రాజా ఆధ్వర్యం లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. తదుపరి పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది.

## మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శ్రద్ధాంజలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమీర్ జైన్



**డోర్నకల్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమం దేశ అభివృద్ధి లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన మాజీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి రెండు పర్యాయవారాలు ప్రధానమంత్రిగా సేవలు అందించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు పట్టణ అధ్యక్షుడు సుమేర్చంద్ జైన్. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సుమేత్ చంద్ జైన్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ బడుగు బలహీన హరిజన వర్గాలకు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడు గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఉపాధి హామీ పథకం. భారతదేశ కీర్తి కోసం ఆధార్ కార్డును చిరు వ్యాపారుల కోసం ఉచిత రైల్ పాస్ ను ఏర్పాటు చేసిన మహనీయుడు మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ. శీలం శ్రీనివాస్ మహబూబాద్ మార్కెట్ డైరెక్టర్.ఎస్.వెంకటేశ్వర్లు భూక్య తారాచంద్ రెడ్డబోయిన శంకర్ వీరబోయిన ఉపేందర్ ప్రమోద్ మున్నా కాంగ్రెస్ తేనెలు నాయకులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడికి సన్మానం



**దమ్మపేట, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం సభ్యులు గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పానుగంటి లక్ష్మణ్ గౌడ్ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దమ్మపేట ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి పానుగంటి లక్ష్మణ్ గౌడ్ ని కలిసి, అభినందించారు. వేద ఆశీర్వాదాలతో తమ కమిటీ సభ్యుని సన్మానించారు. ఈ సందర్భంగా పానుగంటి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తనకోసం విచ్చేసి సన్మానించిన దమ్మపేట ప్రెస్ క్లబ్ సమన్వయ కమిటీ సభ్యులు అడపా లచ్చయ్య దొర, రావు శ్రీధర్, పిట్టల రాంబాబు, గౌరవ అధ్యక్షులు చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి, చైర్మన్ అక్కం సత్యనారాయణ, వైస్ చైర్మన్ కొలూరి వినోద్ కుమార్, సెక్రటరీ తోట మల్లేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ గట్ల శ్రీనివాసరావు, కార్య నిర్వాహక సభ్యులు గాజుబోయిన శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ తండ్రి ఆశయాలకు అనుగుణంగా దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం సభ్యులకు సేవ చేస్తూ వారి ప్రేమాభిమానాలు పొందాలని కోరుకున్నారు.

## పెబ్బేరులో మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నివాళులు



**పెబ్బేరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు అర్పించారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలతోనే నేడు దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. పదేండ్లు యూపీఏ కూటమి తరపున ప్రధాన మంత్రిగా పని చేసి దేశానికి మరవలేని సేవలందించిన మచ్చ లేని నాయకుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆ మహనీయుడి మరణం దేశానికి తీరని లోటు అన్నారు. అలాగే పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పులేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి,ప్రకాష్,బాపనపల్లి రమేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి, కావలి పెంటయ్య,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బేరికి లక్ష్మన్న, కటికల ఎల్లస్వామి, మాజీ వార్డ్ మెంబర్ రాంపోగు ఆంజనేయులు, ఎద్దుల శివరాజు, పిట్ట రాముడు, వి.బి.గోవిందు,గొల్ల కృష్ణయ్య,చాకలి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ ఆశయాలను సాధిద్దాం

### మేడ్చల్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు మైనంపల్లి నివాళులు




**మేడ్చల్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మల్కాజ్ గిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత రావు మేడ్చల్ మున్సిపాలిటీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం,సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి రాగా అవి నేటికీ ఉపయోగపడుతున్న విషయం తెలిసిందేనని తెలియజేస్తూ నేడు భౌతికంగా మన్మోహన్ సింగ్ మనకి దూరమైనా ఆయన ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరం పునరంకిత మవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ కౌడె మహేష్ కురుమ, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగరేణి పోచయ్య,కనకాల నిగభూషణం (భూషి), కాలేరు శ్రీకాంత్ వంజరి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, గర్ధాస్ నరేందర్,దుర్గం వెంకటేష్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి,చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,గర్ధాస్ నరేందర్,రామన్నగారి సంతోష్ గౌడ్,ధాత్రిక లింగం వంజరి, దుబ్బ రామస్వామి ముదిరాజ్,టైలర్ రాజు గౌడ్, కొండల్ రెడ్డి, మరిగల శ్రీనివాస్,వరదా రెడ్డి,లద్దిపీర్ల మురళీ గౌడ్,సద్ది సుదర్శన్ రెడ్డి, సంజీవ రావు,గర్శాల సురేందర్ ముదిరాజ్, పాషా, నాగరాజు గౌడ్, రేగు సాయికిరణ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి



**విశాఖపట్నం, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** దేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు వెస్ట్ సమన్వయకర్త సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఎస్సీ నాయకులు వెంకట్రావు మైనారిటీ సెల్ భాష తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో రేపు జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 29న ఆదివారం టివిఆర్ హైస్కూల్ సమీపంలో ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై.అహ్మర్ బాషా జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురుషులకు 10 కి.మీ., మహిళలకు 10 కిలో మీటర్లు, 20 సం.లోపు బాలురకు 8 కి.మీ., బాలికలకు 6 కి.మీ., 18 సం.లోపు బాలురకు 6 కి.మీ., బాలికలకు 4 కి.మీ., 16 సం.లోపు బాలురకు 2 కి.మీ., బాలికలకు 2 కి.మీ. పోటీలు వుంటాయని వివరించారు. పాల్గొనదలచినవారు వయస్సు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసిన ఉంటుందని, విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ (దూరపు పరుగు పందెం పోటీలు) పోటీలు 2025 జనవరి 5న పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జరగనున్నాయని వివరించారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 ను సంప్రదించాలని సూచించారు.

## వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్




**ధర్మపురి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత వి.ఎన్.గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి గాను వాసవి క్లబ్ నూతన కమిటిని ప్రకటించారు. క్లబ్ అధ్యక్షులుగా విఎన్ మల్యాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి విఎన్ గడ్డం శ్రీనివాస్, కోశాధికారి విఎన్ గుంత సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాటి పెల్లి వంశీ ప్రధాన కార్యదర్శి విఎన్ మల్యాల శివ కోశాధికారి విఎన్ ఈగమ్ ప్రసాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ విఎన్ కెసిజిఎఫ్ ఎలగందుల అశోక్, జిల్లా కోఆర్డినేటర్ విఎన్ బీరెల్లి రామ్మోహన్ ఎక్స్ జెడ్.సి విఎన్ కొల్లూరి కిషోర్ విఎన్ మల్యాల శ్రీనివాస్ విఎన్ గడ్డం శ్రీనివాస్ విఎన్ గుంత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు



**ధర్మపురి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ కు సంతాప సభను నిర్వహించి స్థానిక పత్తిపాక చౌరస్తాలో నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ బద్దం సుజాత, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు యువ శక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మహేష్, యువశక్తి యూత్ అధ్యక్షులు సోను,ఉపాధ్యక్షులు రిషి రాకేష్,ఇర్ఫాన్, చిరు,నితిన్, మహేష్ కుమార్, శీను,అక్షయ్,యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## వెంకన్న ఆలయానికి లైటింగ్ దండలు బహుకరణ



**బెల్లంకొండ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని బెల్లంకొండ నాగిరెడ్డిపాలెం మధ్య గల కొండపై వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి తెలుగుదేశం పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి టిడిపి యువ నాయకులు బద్దూరి వెంకటకృష్ణారెడ్డి, నాగిరెడ్డిపా లెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి టెంట్ హౌస్ వారు జనవరి పదోవ తేదీన ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకొని స్వామివారి ఆలయానికి లైటు దండలు శుక్రవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భూక్యా గోపాల్ నాయక్, భూక్యా బాలాజీ నాయక్ తెలుగుదేశం పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, టెంట్ హౌస్ శ్రీనివాస్ రెడ్డి, బద్దూరి వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిమల అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

### హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** కాప్రా డివిజన్ సాయిరాం నగర్ సాయిబాబా నగర్ లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సాయి సేవా ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణపతి హెూమం, కలిశాభిషేకము, కోటి తులసి అర్చన,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. చుట్టూ పరిసర ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. తదుపరి రెండు వేల మందికి అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి, జాయింట్ కోశాధికారి ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, షేర్ మణెమ్మ, రజనీకాంత్ రెడ్డి, సీతారామరెడ్డి, నవీన్ గౌడ్,బంక వెంకటేష్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా కూచిపూడి స్వర్ణోత్సవాలు

### ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు





**విజయవాడ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** శ్రీ సిద్ధేంద్ర యోగ కూచిపూడి కళా పీఠం, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలలో శుక్రవారం ప్రదర్శించిన పలు అంశాలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమాలలో విదేశాలలో స్థిరపడిన ప్రవాస భారతీయుల నాట్యంతో పాటు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో నాట్య ప్రచారం నిర్వహిస్తున్న కళాకారులు ప్రదర్శించిన అంశాలు రంజింప చేశాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళా పీఠం విద్యార్థులచే రంగ పూజ కార్యక్రమంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబ ప్రార్ధన ఆనంద నర్తన గణపతి భావయే అంశాలను ప్రదర్శించారు. డాక్టర్.చింతా రవి బాలకృష్ణ శిష్య బృందం మోహిని భస్మాసుర నృత్యరూపకం పలువురిని ఆకట్టుకొంది. మృణాళిని సలాది బాలార్కకోటి (కళ్యాణి రాగం, ఆదితాళం) పసుమర్తి మృత్యుంజయ సూర్య స్తుతి (సౌరాష్ట్రరాగం, రూపకతాళం) పసుమర్తి కుమార దత్త బృందంరుద్ర నృత్య రూపకం ప్రదర్శించారు.

# బలభద్రపురంలో క్రీస్మస్ వేడుకలు



**బిక్కవోలు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో జై భీమ్ యూత్ సభ్యులు,సంఘ పెద్దలు, ఎంప్లాయిస్ సహకారంతో 15 వ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్లు ఎమ్ ఆశీర్వాదం,ఎమ్ విజయకుమార్, కె.జాన్,సీహెచ్. అగస్టీన్ జాన్ హైడ్ బలబద్రపురం గ్రామ సర్పంచ్ బొంగ రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక లోకానికి ఒక మంచి మార్గం చూపిస్తుందని అదే క్రిస్మస్ అని ఈ రోజున ఏ కార్యక్రమం చేపట్టినా దానికి యేసుప్రభు దీవెనలు ఉంటాయని. ఈ రోజు చేసే ఏ దానం ఐనా అది దైవంనకు చెందుతుందని ఉపదేశించారు. అనంతరం జై బీమ్ యూత్ వారు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేకను పాస్టర్ డాక్టర్ రెవ.ఎమ్ ఆశీర్వాదం కట్ చేశారు. యూత్ సభ్యులు అందరికీ క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పిల్లల కోసం క్రీస్మస్ వాక్యాలు, డాన్స్ లు,కేండీల్ సర్వీస్. క్రీస్మస్ స్కిట్ తెర మీద వేసి చూపారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణ ఏసుక్రీస్తు జననం పశువుల పాక, క్రిస్మస్ ట్రీ, స్టార్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్రదర్ క్రీస్ ఉదయ్ సంగీతాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## రాధామనోహర్ దాసుకు హైందవ పాంచజన్యం బిరుదు



**పత్తికొండ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ఇస్కాన్ ధర్మ ప్రచారకులు రాధామనోహరదాసును అనంత చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో హైందవ పాంచజన్యము బిరుదముతో ఘన సన్మానం చేశారు. ధర్మవ్యాప్తి కోసం వ్యక్తిగత సుఖ సంతోషాలను వదిలి జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసిన మహానుభావుడు రాధా మనోహర్ దాస్ అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాధామనోహర్ దాస్ మాట్లాడుతూ ఇంతటి అభిమానులను సంపాదించుకున్నందుకు నా జన్మ ధన్యమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అనంత అనిల్ కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, రాష్ట్ర విశేష సంపర్క ప్రముఖ్, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయకంటి భీమిరెడ్డి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ఆవోప చీఫ్ మలిపెద్ది నాగేశ్వరరావు , నిమ్మయ్యదాస్, రామలింగయ్య, వీరరాజు, రాజేశ్ నాయుడు, అర్చక పరిషత్ రాష్ట్ర నాయకులు యం.కె.నాగరాజు స్వామి, గోవర్ధన్ నాయుడు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో ధార్మిక సమాజాలు పాల్గొన్నాయి.

# తిరుపతిలో హెూరెత్తిన వైసిపి పోరుబాట

### కరెంట్ చార్జీలు తగ్గించాలంటూ భారీగా పాల్గొన్న వైసిపి శ్రేణులు





తిరుపతి డిసెంబర్ 27 (నిఘా న్యూస్): జిల్లా కేంద్రమైన తిరుపతి నగరంలో వైసీపీ కరెంట్ పోరుబాట హెూరెత్తింది. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం తిరుపతిలో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూమన అభినయ్ నేతృత్వంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పద్మావతిపురంలో భూమన కార్యాలయం నుంచి ఏపీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం వరకూ సాగింది. కరెంట్ చార్జీలు తగ్గించాలంటూ భారీగా పాల్గొన్న శ్రేణులు నినదించాయి. ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలను పెంచేది లేదని,అలాగే నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, వీలైతే చార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు, పవన్కల్యాణ్ ఇచ్చిన హామీల్ని నాయకులు గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రజానీకంపై భారం వేయడం దుర్మార్గమని విమర్శించారు. వెంటనే సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకుని, ప్రజలపై భారం లేకుండా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాను మరణించినా.. మరొకరికి చూపు కోసం నేత్ర దానం



**శ్రీకాకుళం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం పట్టణ్ణం మందస గ్రామంలో నివాసం ఉంటున్న కొంకి. జోగారావు(27) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మెడికవర్ హాస్పిటల్ లో అవయవదానం చేయాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులు, మెడికవర్ యాజమాన్యం రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి తెలియ జేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ సుజాత, సహాయకులు పి.సుమతి ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానంపై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు. నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

# సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక నిఘా

### జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్




**సంగారెడ్డి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** జిల్లాలో ప్రజల సంరక్షణ భద్రత ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ అనేక చర్యలు అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2024 సంవత్సరంలో క్రైమ్ కంట్రోల్ వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రతకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు పేర్కొన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పడం, ప్రజల ధన, మాన రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అందరి సమన్వయంతో క్రైమ్ కంట్రోల్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. షీ-టీం బృందాల ఏర్పాటు చేయటం,బాధిత మహిళలకు రూ.36.87 లక్షల నష్ట పరిహారం అందించామని పేర్కొన్నారు. 168 పీఓసో కేసుల పరిష్కారం, 8 మంది నేరస్తులకు శిక్షలు విధించడం జరిగిందన్నారు. సైబర్ సెల్ ఏర్పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ ఆర్థిక నేరాల్లో మోసపోయిన బాధితులకు 47.84 కోట్లరూపాయల్లో. 5.90 కోట్లు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు చేపట్టడం, ప్రతిరోజు నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి స్మగ్లింగ్ ముఠాలను ఛేదించి, అక్రమ రవాణాను అరికట్టడం జరిగిందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ వాడకం ద్వారా 739 సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చేశామని తెలిపారు. సిఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రాకింగ్ చేసి అందించడం జరిగిందన్నారు. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం. ప్రతి పోలీస్ అధికారి మరింత సమర్థవంతంగా సేవలు అందించేలా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కిర్బీ కంపెనీ.. ఐఎన్టీయూసీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**పటాన్‌చెరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** పటాన్చెరు మండల పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలోగల కిర్బీ పరిశ్రమ ఐ ఎన్ టి యు సి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాధవ రావు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4, 5 తేదీల్లో బండల మల్లన్న జాతర



**పటాన్‌చెరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** జనవరి 4,5 తేదీలలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ సమేతం మల్లికార్జున స్వామి (బండల మల్లన్న) జాతరకు హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### తహసీల్దార్ షేక్ అఫ్రీమున్నిసా బేగం




**బెల్లంకొండ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** రైతులు రైతు సదస్సుల కార్యక్రమాల్లో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ షేక్ అఫ్రీమున్నిసా బేగం తెలిపారు. శుక్రవారం మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 15 మంది అర్జీలు సమర్పించారని వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు సిబ్బంది టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటీ అధ్యాపకురాలికి డాక్టరేట్



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** మండలంలోని లింగాపురం గ్రామంలోని సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ఎం.బి.ఏ డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు పి.షబానాబికి ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ పర్సెప్షన్ అండ్ ఎక్స్‌పెక్టేషన్ ఆన్ డెసిషన్ మేకింగ్ టువార్డ్స్ సెలెక్షన్ ఆఫ్ ఎంప్లాయర్ బ్రాండింగ్ విత్ రిఫరెన్స్ టు ద ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ అనే అంశము పైన పరిశోధన పత్రాలు సమర్పించినందుకు గాను చెన్నె కి చెందిన వెల్ టెక్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ విషయమై శుక్రవారం కళాశాలలో కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

## రేపు లలిత సామూహిక కోటినామ పారాయణం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సామూహిక లలితా కోటినామ పారాయణం కార్యక్రమం ఏర్పాటు చేశామని పారాయణ కమిటీ అధ్యక్షుడు బూతూరు వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఈ సామూహిక లలితా పారాయణం 1000 మంది భక్తులతో నిర్వహిస్తున్నామన్నారు. పారాయణంలో పాల్గొనే భక్తులకు అల్పాహారం, అన్నప్రసాద వినియోగం చేస్తున్నామన్నారు. శ్రీ విద్యాపీఠం మానస్వామి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో స్వారాజ్య ఆశ్రమ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ పాల్గొన్నారు.

## ఉచిత బ్యాంక్ కోచింగ్ కరపత్రాల ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎస్.బి.ఐ, ఐబిపిఎస్, ఆర్.బి.ఐ ఉచిత కోచింగ్ జనవరి 1 నుంచి అందిస్తున్నామని జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ కార్యదర్శి సునీత, మ్యాథ్స్ టీచర్ రవిబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో వారు కోచింగ్ కి సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ఉద్యోగార్థులను దృష్టిలో పెట్టుకుని ఈ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ఆసక్తి గలిగిన వారు 9705333305 కి ఫోన్ చేసి తమ పేర్లని రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. కోచింగ్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తిరిగి 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెవివి నాయకులు అఫ్రోజ్, హర్షిత, చంద్రకళ, పవన్, రాకేష్, గురు, హరనాథ్, రాజేశ్వరి, దీపిక, గాయత్రి శ్యామల పాల్గొన్నారు.

# వేములవాడలో బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ప్రారంభం

**వేములవాడ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డులో గల మున్నూరు కాపు సత్రం ఎదురుగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంను రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ ప్రారంభం అనంతరం జరిగిన సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అధ్యక్షతవహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్య క్రమాలు నిర్వహించుటకు గాను వేములవాడ పుణ్యక్షేత్రం గల వేములవాడ అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశ్యం తో వేములవాడలో కార్యాలయం ప్రారంభించడం జరిగిందని కొండ దేవయ్య అన్నారు. బీసీ లు ఐక్యంగా ఉండి మన సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని,బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా, విద్య, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుటకు గాను మనమంతా పోరాడాలన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు నెర వేర్చాలన్నారు.



బీసీ జనాభా ప్రాతిపదికపై అన్ని ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నాయకులను, నూతనంగా ఎన్నికైన పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గాన్ని సన్మానించారు. సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుమ్మకారి సత్తయ్య ప్రధాన కార్యదర్శి ఇళ్ళంధుల వెంకటేష్ ల తో పాటుగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం జనరల్ సెక్రటరీ జెల్ల పెల్లి వేంకటేశ్వర రావు, సినిమా హీరో కిరణ్, చలపతి రావు,గంగుల అంజలి యాదవ్, పోలాస వాసు, అజయ్ కుమార్, పరమేశ్వర్, బొప్ప దేవయ్య ఒంటెల రత్నాకర్, గాజుల బాలయ్య, మారం కుమార్, కూరగాయల కొమురయ్య, కొండ కనకయ్య మైలారం రాము, అమరగొండా అజయ్, దండు వినోద్,వంగ వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు



### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు పట్టణం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, సంజీవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆహార సంబంధమైన..

# వ్యాపారస్తులు పోస్టాక్ శిక్షణ సర్టిఫికేషన్ ఉండాలి




**తిరుపతి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** తిరుపతి డి ఆర్ డి ఏ మీటింగ్ హాలు నందు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తుడు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత, నాణ్యత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని క్లీన్ ఫుడ్ తయారు చేయాలని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, కల్తీని గుర్తించాలని, ఫుడ్ కలర్స్, అజినోమోటో టేస్టీ సాల్టును వాడకూడదని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె వి జి వి ఎం సౌత్ ఇండియా ఇంచార్జ్ టి సింధు, మోహన్ బాబు జిల్లా టీం హెడ్ టి.పార్వతి, టి లలిత, కన్నయ్య, పి అక్షయ, పి హరి, జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ పి అమర్నాథ్, హోటల్, ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్ బేకరీ సమోసా జిలేబి స్వీట్స్ టీ స్టాల్స్ చిప్స్ చికెన్ పకోడా బజ్జీ సెంటర్స్, జూ సెంటర్స్ బిర్యానీ పాయింట్స్, జూస్ సెంటర్స్, మెస్సులు నిర్వహించు యజమానులు, ప్రతినిధులు జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయ సిబ్బంది సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి అమ్మ ఒడి వాహనం 102 సేవలు

### అత్యవసర సేవలను ప్రజలు వినియోగించు కోవాలి

### 102 సేవల జిల్లా అధికారి రత్నమయ్య



**పెబ్బేరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** 102 అమ్మఒడి సేవలు రాత్రి కాల సమయంలో కూడా అందుబాటులో ఉంటాయని జిల్లా 102 సేవల జిల్లా అధికారి రత్నమయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.102 అమ్మ ఒడి సేవలు మరింత విస్తరించడమైనదని, అమ్మఒడి వెహికల్స్ ప్రతి గర్భవతిని హాస్పిటల్‌కి తీసుకురావడానికి వినియోగించపడతాయని, పరీక్షలు చేయించి అనంతరం వారిని సొంత గ్రామానికి తీసుకెళ్లి ఇంటి దగ్గర డ్రాప్ చేయబడుతారని,డెలివరీ అయిన తర్వాత హాస్పిటల్ నుండి ఇంటికి తీసుకెళ్లబడుతుంది.ప్రతి బిడ్డకు టీకాలు వేసే సమయంలో ఆసుపత్రికి వెళ్ళటానికి 102 సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు.డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డ క్షేమం కోసం అవసరమైతే హాస్పిటల్ కి తీసుకొచ్చి తిరిగి ఇంటి దగ్గర చేర్చబడుతుంది.గత కొంతకాలంగా 102 సేవలు దే సమయాలలోమాత్రమేసేవల అందుతున్నాయని అనుకుంటున్నారు. కానీ రాత్రి సమయాల్లో కూడా గర్భవతులకు 102 అమ్మఒడి సేవలు అందుబాటులో ఉంటాయని,ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి,అత్యవసర సమయంలో అవసరమైతే 102 అమ్మబడే సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా 102 సేవల జిల్లా అధికారి రత్నమయ్య పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 102 అంబులెన్స్ లను తనిఖీ చేశారు.

## రేపు అనిబిసెంట్ గ్రౌండ్ లో ఎఫ్ 3 కార్యక్రమం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** చాపాడు లోని సిబిఐటి కళాశాల ప్రాంగణంలో వున్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ ఆదివారం అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ (వాకర్స్ గ్రౌండ్) నందు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఫిట్, ఫన్ అండ్ ఫుడ్ (ఎఫ్3) కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ రవీంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు ఈ విషయమై కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా చైర్మన్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ , ఆహారం మానవ జీవన శైలి పైన ఎటువంటి ప్రభావం చూపుతున్నాయో అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. పలు పోటీలను విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించి బహుమతులను అందిస్తామన్నారు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి, డైరెక్టర్ లోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధి పోరాటం

**అమరావతి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** లిరాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని కూటమి ప్రభుత్వం హావిరీని మరచిందని విమర్శలు సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస అమరావతి డిసెంబర్ 27(నిఘా న్యూస్) విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుత ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే, ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ర%ఖు%ళిపిస్తోంది. ÷రీష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా




ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు. ఎన్నికల హావిరీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కళ్యాణ్ ఇచ్చిన హావిరీ ఏమైందని అంటూ నిలదీశారు. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ, డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం. వీల్కైతే తగ్గిస్తాం. అంతేకాదు, ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం,పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్ ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు. రోజా ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యులు చేశారు.

## అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



**శ్రీకాకుళం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** భారత వాయుసేనలో అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బి.వి.ప్రసాదరావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, యువజన సర్వీసుల శాఖ, సెట్ శ్రీ, శ్రీకాకుళం వారు తెలిపారు. ఇంటర్మీడియట్, 10వ తరగతి 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల నుంచి 2025 జనవరి 07 నుంచి 2025 జనవరి 27వ తేదీ సాయంత్రంలోగా https://agnipathvayu.cdac.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఇతర వివరములకు భారత వాయుసేన వారి వెబ్ సైట్ ను సందర్శించగలరు. 2005 జనవరి 1వ తేది నుండి 2008 జూలై 1వ తేది మధ్య పుట్టిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు మాత్రమే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. ఆన్ లైన్ టెస్టుకు మూడు రోజుల ముందు అర్హత పరీక్ష అడ్మిట్ కార్డులు అభ్యర్థుల వ్యక్తిగత ఈ-మెయిల్సుకు వస్తాయని చెప్పారు.

## అయ్యప్ప పూజను అడ్డుకున్న పోలీసులు

**తిరిగి స్వాములపైనే కేసు తగదు**

**అయ్యప్ప స్వాములకు అండగా ఉంటాం**

**పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**



**మేడ్చల్, డిసెంబర్ 27(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కేవలం హిందూ దేవుళ్లు, పండగలపైనే ఆంక్షలు విధిస్తూ హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించ బడుతున్నారని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్ల కోయ వార్డులో అయ్యప్ప పూజను అడ్డుకుంటూ పోలీసులు దురుసుగా ప్రవర్తించి పోలీసుల అధికార బలంతో తిరిగి అయ్యప్ప స్వాములపై కేసులు నమోదు చేసిన ఘటనపై అయన శుక్రవారం కండ్లకొయ్య అయ్యప్ప స్వాములను పరామర్శించి తాను అన్ని విధాల అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హంస కృష్ణ గౌడ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు జగన్ గౌడ్,కృష్ణ గౌడ్,సముద్రాల రవీందర్ గౌడ్,కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్‌లో సందడిగా సెయిలింగ్ పోటీలు




**హైదరాబాద్, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ పోటీలు హుస్సేన్ సాగర్ జలాలపై సందడిగా సాగుతున్నాయి. శుక్రవారం రెండవ రోజు పోటీల్లో టాప్ సీడెడ్ సెయిలర్లు సత్తా చాటారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సబ్ జూనియర్ సెయిలర్లు ఆప్టిమిస్ట్ క్లాస్ ఆఫ్ బోట్లలో, జూనియర్ సెయిలర్లు ఐఎల్‌సీఏ-4 లేజర్ క్లాస్ బోట్లలో పోటీ పడ్డారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన గోవర్ధన్ పల్లార సబ్ జూనియర్ ఓవరాల్ ఆప్టిమిస్ట్ విభాగంలో స్థిరమైన ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతూ స్వర్ణ పతకానికి చేరువ అవుతున్నాడు. జూనియర్ లేజర్ ఫ్లీట్‌లో నల్గొండకు చెందిన శ్రావణ్ కత్రావత్, ఒక రేసు మినహా అన్నింటినీ గెలిచి అగ్రస్థానంలో నిలిచారు.

### గత ఎన్నికల్లో... రూ.70 కోట్లు ఖర్చు చేశాను

# వసూళ్లు చేసుకోవద్దా..!

- పర్సెంటేజ్ డిమాండ్‌తో ఆగిన సీతానగరం రోడ్డు పనులు
- విఆర్వో దగ్గర నుంచి ప్రతిపోస్టు బదిలీకి కలెక్షన్స్
- మంజూరైన ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏమయ్యాయి
- కూటమి తీరుపై విమర్శల వర్షం కురిపించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి

**రాజానగరం, డిసెంబరు 27 (నిఘా న్యూస్):** జగనన్న ప్రభుత్వంలో రాజానగరం నియోజక వర్గంలో మంజూరు చేయించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం వచ్చాక అటకెక్కించారని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజానగరంలో కూటమి ప్రభుత్వ పాలన తీరును విమర్శించారు. కాంట్రాక్టర్లను పిలిచి పర్సెంటేజ్ డిమాండ్ చేస్తున్నారని, ఫలితంగా 90 శాతం పూర్తయిన సీతానగరం రోడ్డు పని కూడా ఆగి పోయిందని ఆయన ఆరోపించారు. ఇసుక, మట్టి, బ్రాందీ షాపులు, అలాగే విఆర్ఓ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు అన్ని రకాల ఉద్యోగస్తుల బదిలీలు, పోస్టింగులకు పూర్తిగా దోపిడీయే ఎజెండాగా పాలనా సాగుతోందని ఆయన విమర్శించారు. ఎవరు ఏ చిన్న పనికోసం వెళ్లిన రూ.500దగ్గర నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో 60కోట్లు ఖర్చయింది 70కోట్లు ఖర్చయింది. ఆ సొమ్ము సంపాదించుకోవద్దా అని మాట్లాడుతున్నట్లు తెలుస్తోందని రాజా అన్నారు. ఎన్నికల ముందు వాళ్లకు ఐదు వేలు, వీళ్లకు ఐదు వేలు అంటూ పేదలకు సాయం చేసినట్లు 50లక్షలు ఖర్చుచేసి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయించుకున్నారని, తీరా అధికారంలోకి వచ్చాక 5వేలు కాదుకదా, ఐదు పైసలు కూడా ఎవ్వరికీ ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. దోపిడీయే ఎజెండాగా పాలన జరుగుతున్నా, మరికొంత సమయం ఇచ్చి చూడాలని వేచి ఉన్నామని రాజా అన్నారు. ఇప్పటికే 7నెలలు వేచి చూశామని, మరో ఐదారు నెలలు ఇలాగే వేచి ఉంటామని అన్నారు. అందుకే పూర్తి స్థాయిలో రోడ్లు ఎక్కడం లేదన్నారు. 91 కోట్ల రూపాయలతో తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీమ్, 38bకోట్ల రూపాయల మైనర్ ఇరిగేషన్ స్కీమ్,రూ 215కోట్లతో ప్రతి ఇంటికి గోదావరి నీళ్ల తాగునీరుగా అందించే స్కీమ్ ఇలా ఎన్నో స్కీమ్ లను మంజూరు చేయించామని అయితే ఇవన్నీ అటకెక్కించారన్నారు. సీతానగరం మండలం రఘుదేవపురంలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయించామని, వాటిని కూడా పట్టించుకోవడం లేదని, ఎన్ఆర్ జిఎస్ వర్కులను కూడా స్థానికులనే చేసుకోమని గతంలో చెప్పామని, దీనివలన లోకల్‌గా ఉండేవాళ్ళకు బాధ్యత ఉంటుందని భావించి చేస్తే, ఇప్పుడు నువ్వెంత ఇస్తావ్, అనే విధంగా వ్యవహారం తయారుచేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగించాలని జక్కంపూడి రాజా కూటమి ప్రభుత్వానికి సూచించారు.




## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపి నూతన కార్యవర్గం

**ఏపి అధ్యక్షులుగా వై. నాగేశ్వరరావు**

**ముఖ్య ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య**



**తిరుపతి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంలో ఏ.పి.అధ్యక్షులుగా వై. నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోటయ్య,ప్రధాన కార్యదర్శిగా వి.జగన్నాథం, అలాగే జిల్లా అధికార ప్రతినిధిగా కొండా రామారావు, జిల్లా అధ్యక్షులుగా తురకా అమర్నాథ్,జిల్లా ఉపాధ్యక్షులుగా అట్ల కిషోర్ గౌడ్, జిల్లా ఉప కార్యదర్శిగా నీలం వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ బాషీర్బాగ్ ప్రెస్ క్లబ్ నందు జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వై.నాగేశ్వరావు ఆదేశాలతో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గానికి చెందిన మద్దుల వెంకట కోటయ్య యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీరాబాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా వి. జగన్నాథం, అలాగే జిల్లా అధికార ప్రతినిధిగా కొండా రామారావు ,జిల్లా అధ్యక్షులుగా తురకా అమర్నాథ్ ,ఉపాధ్యక్షులుగా అట్ల కిషోర్ గౌడ్ ,జిల్లా ఉప కార్యదర్శిగా నీలం వెంకటేశ్వర్ లను బీసీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బీసీ సంఘం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కరోనా సమయంలో తన సొంత డబ్బుల తో ఎంతో మందికి ఆర్థిక సహాయం,వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏపిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మద్దుల వెంకట కోటయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి .జగన్నాథం చేసిన సేవలను కొనియాడుతూ అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పదవుల్లో నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య, రాష్ట్ర బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ సంక్షేమ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ వై. నాగేశ్వర రావు,రాష్ట్ర ఇంచార్జి యలగాల నూకానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కుల గణనపై సోషల్ ఆడిట్

**జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీల జనాభా వారి వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్సీ కులగణన వివరాలను డిసెంబర్ 26వ తేది గురువారం నుంచి గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించియున్నారు. గురువారం నుంచి ఈ నెల 31వ తేది వరకు దీనిపై అభ్యంతరరాలు స్వీకరిస్తారు. తరువాత జనవరి 6వ తేది వరకు అభ్యంతరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారు.సమగ్ర వివరాల సేకరణ అనంతరం జనవరి 10న కులగణన తుది వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలి. ఈ మేరకు జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. పేరు, ఆధార్ నంబర్,పుట్టిన తేది వయస్సు,ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత,వృత్తి వ్యవసాయం ఇతర వివరాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ డేటా పై అభ్యంతారాలను వీఆర్వో స్వీకరిస్తారు.వీటిని మూడు దశలలో తనిఖీ చేస్తారు.పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వో పరిశీలించి వివరాలను ఆర్ ఐ కి నివేదిస్తారు. వీటిని ఆర్ ఐ పునఃపరిశీలించి తహసీల్దారుకు రికమండ్ చేస్తారు.తర్వాత తహసీల్దార్ వీఆర్వో,ఆర్ ఐల నివేదికలో వివరాలను పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాల్ని పోర్టల్ లో పొందుపరుస్తారు. పొందు పరిచిన వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందించెందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాల్ని ర్యాండమ్ గా తనిఖీ చేయిస్తారు. ఈ సోషల్ ఆడిట్ ను కలెక్టరు,ఆర్డీవోలు పర్యవేక్షిస్తారు.

## మన్మోహన్ సింగ్‌కు చంద్రబాబు నివాళులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోటి టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి ఢిల్లీలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కుటుంబాన్ని కలిసి ఓదార్చారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి, డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించే వారి కోసం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషన్లు, ఏ.సి రిపేరు, గీజర్ రిపేరు, టీవీ రిపేరు, రెఫ్రిజిరేటర్ రిపేరు, వాషింగ్ మెషిన్ రిపేరు చేసే వారు, బ్యూటిషన్ మొదలగు సేవలు అందించే వారికి, నైపుణ్యభివృద్ధి శిక్షణ ఎన్,యస్,డి సి, ద్వారా శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ తో పాటు, హెూమ్ ట్రయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా వీరిని, ఓఎన్‌బి ఓఏఆర్‌డి, చేయుట ద్వారా జీవనోపాధి కల్పించబడునని తెలిపారు. కావున పైన తెలిపిన సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు తిరుపతి మున్సిపాలిటీ లో మెప్మా కార్యాలయమును సంప్రదించాలని తెలిపారు. వివరాలకు ఈ నంబర్లకు కాల్ 8639647655, 8639649420 చేయాలని తెలిపారు. రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జిరాక్స్ జాతపరచాల్సి ఉంటుందని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు.

## పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు



**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 27(నిఘా న్యూస్):** సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా చూపు లేని వృద్ధులను చేరదీసి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని నిర్వాహకులు ప్రకటించారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి 328 మంది వృద్ధులకు చూపునివ్వడం జరిగిందని సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కుర గోపీశంకర్ యాదవ్ అన్నారు. శరీరంలోని ఏ అవయవం పని చేసినా పని చేయకున్నా కంటి చూపు కోల్పోతే లోకమంతా చీకటే దీనితో పాటు ఒంటరి వృద్ధుల బాధలు ఊహించుకో లేమని వీటిని దృష్టిలో ఉంచికొని వారికి ఆసరాగా నిలబడాలని సురక్ష సేవా సంఘం తెలంగాణ, శ్రీ ధన లక్ష్మి ఆప్టికల్స్ వారు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో అబ్దుల్లాపూర్ మెట్టు, జేఎన్ ఎన్ యుఆర్ ఎమ్ కాలనీ, హయత్ నగర్, పరిగి, వరంగల్, నాగోల్, ఘట్కేసర్‌కి చెందిన 60మంది వృద్ధులకు విజయ వంతంగా కంటి ఆపరేషన్లు చేపించి క్షేమంగా వారి గృహాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కిక్కుర గోపీశంకర్ యాదవ్,శ్రీ ధన లక్ష్మీ ఆప్టికల్స్ ఆప్టో మెట్రిస్ట్ జి.రాజేష్ గౌడ్ సంఘ సభ్యులు యాకుబ్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

### భూమి లేని... ఉపాధి హామీ, రైతు కూలీలకు

# ఏడాదికి 12 వేలు ఇవ్వాలి

- 12 వేల పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హనుమకొండ డిసెంబర్ 27 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ,వ్యవసాయ కూలీ కుటుంబాల అభిప్రాయాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి డిబిఎఫ్ బహిరంగ లేఖ భూమిలేని ఉపాధి హామీ,రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ వరంగల్ నుండి బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజెస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 1200కొట్లను సైతం కేటాయించారు. ఇటీవల డిప్యూటీ సిఎం,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28(నేటి) నుండి అమలు చేస్తామని వేర్వేరుగా ప్రకటించారు. ఈ ఫథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదు. కాని పత్రికలలో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి, ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నదని ప్రచారం జరుగుతుంది. కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం,ఆన్ లైన్ హాజరు,అధార్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదు. చేసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదు. కనీస వేతనం చెల్లించక పొవడంతో ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు. వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదు. కేంద్ర ప్రభుత్వ వెబ్ సైట్ ప్రకారమే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు,2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380 (26-12-2024 నాటికి) వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు కల్పించారు.కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహాయం అందజెస్తే లక్షలాది మంది కూలీలు నష్టపోతారు. ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్దిష్ట ప్రతిపాదనలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు పోలేపాక మల్లేషం, రాము, రమేష్, రవి, సిద్దార్థ, శివ, మహేందర్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com